తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

పంటలపై గజరాజుల దాడులు

రామకుప్పం, అక్టోబర్ 3 ప్రభాతవార్త

మండలంలోని సింగసముద్రం పంచాయతీ పరిధిలో పంటలపై ఏనుగుల దాడులు కొనసాగుతున్నాయి. గత వారం రోజులుగా జంట ఏనుగులు ఈ ప్రాంతంలో మకాం పెట్టి పంటలు నాశనం చేస్తున్నాయి. చీకటిపడితే ఏ మూల నుంచి ఏనుగులు వస్తాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఆదివారం రాత్రి దేవరాజు అనే రైతు యొక్క వరిపంటను ధ్వంసం చేశాయి. అటవీ అధికారులు స్పందించాల్సి ఉంది.

వెంకన్న సేవలో గవర్నర్ బిశ్వభూషణ్

తిరుమల,అక్టోబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి:

సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర గవర్నర్ హరిచందన్ కుటుంబ సభ్యులతో తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

విద్యుత్ సమస్యలు
అధిగమిస్తూ..ముందుకు...
రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పుంగనూరులో డిఇఇ కార్యాలయం ప్రారంభిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

పుంగనూరు, అక్టోబరు 3 ప్రభాతవార్త :

గత తెలుగుదేశం పాలనలో విద్యుత్ కోతలతో విలవిల్లాడిపోయిన రాష్ట్రప్రజానీకానికి ఇపుడు సిఎం జగన్మోహన్‌రెడ్డి మార్గదర్శకాలతో నిరంతరం విద్యుత్‌తోపాటూ అనుసరణీయమైన విద్యుత్ విధానాలను అందుబాటులోనికి తీసుకువచ్చామని,ఇపుడు విద్యుత్ సమస్యలు అధిగమిస్తూ ముందుకువెళ్లడమే కాకుండా అనేక విధాలుగా విద్యుత్ ఉత్పత్తులు పెంచి ఇతర రాష్ట్రాలకు కూడా అందచేసే స్థితికి వచ్చామని రాష్ట్ర విద్యుత్,అటవీ,పర్యావరణ గనులశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలో పర్యటలో భాగంగా ఆయన సోమవారం పట్టణంలో విద్యుత్‌శాఖ డిఇఇ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పుంగనూరుతో పాటూ పలమనేరు,సదుం ప్రాంతాలకు చెందిన రైతుల సౌలభ్యం కోసం పట్టణంలో డిఇఇ కార్యాలయం ఏర్పాటుచేయడం వల్ల ఎంతో ఉపయుక్తం కానుందన్నారు. తంబళ్ళపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే కాకుండా అనేక అభివృద్ధి కార్యక్రమాలు అందుబాటులోనికి తీసుకురావడానికి కంకణబద్ధులై ఉన్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపదకళల అకాడమీ ఛైర్మన్ కొండవీటి, పిఎంకే ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్, తితిడే బోర్డు మెంబరు పోకల అశోక్‌కుమార్, విద్యుత్ శాఖ సిఎండి సంతోష్, ఎస్ఇ కృష్ణారెడ్డి,సిఎంజి ఆపరేషన్స్ చలపతి,ఇఇ విజయన్,డిఇ రాజశేఖరరెడ్డి,ఏడిఇలు రవి,చిన్నప్ప,శ్రీనివాసమూర్తి,భీమేశ్వరరెడ్డిలతో పాటూ మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషా,నాయకులు,కార్యకర్తలు,సిబ్బంది పాల్గొన్నారు.

గంగమ్మకు పట్టువస్త్రాలందించిన మంత్రి పెద్దిరెడ్డి

బోయకొండ(చౌడేపల్లి), అక్టోబర్ 3 ప్రభాతవార్త

శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మకు రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఆయనతోపాటు ఆయన సతీమణి స్వర్ణమ్మలకు ఆలయ ఛేర్మన్ మిద్దింటి శంకర నారాయణ, ఇఓ చంద్రమౌళిలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. దర్శనానంతరం అమ్మవారి మెమొంటోలు, తీర్థ ప్రసాదాలందించారు. కొండపై రూ. 11కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. తంబళ్ళపల్లి ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి, ఎమ్మెల్సీ భరత్, టిటిడి బోర్డు సభ్యుడు పోకల అశోక్‌కుమార్, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, దృశ్యకళలు రాష్ట్ర అకాడమీ సభ్యుడు కూరపర్తి అంజిబాబు, జడ్పీటీసీ నడింపల్లి దామోధర్‌రాజు, ఎంపిపి గాజుల రామ్మూర్తి, మాజీ ఎంపిపిలు రుక్మిణమ్మ, రెడ్డిప్రకాష్, పాలకమండలిసభ్యులు శ్యామరాజు, రమేష్, నారాయణరెడ్డి, మంజుల, పూర్ణిమారాయల్‌మోహన్, స్వరూపరెడ్డి, శ్రావణి, ఈశ్వరమ్మ, యువకాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు మిద్దింటి కిషోర్, హెచ్‌డిఎస్ ఛేర్మన్ కళ్యాణ్‌భరత్, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రప్రభపై చల్లనయ్య

తిరుమల,అక్టోబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి:

జగన్నాటకసూత్రధారి,సర్వాంతర్యామి శ్రీవేంకటేశ్వరుడు సోమవారం రాత్రి బ్రహ్మోత్సవాలలో చంద్రప్రభ వాహనాన్ని అధిరోహించి భక్తులను కరు ణించాడు. చల్లనిదేవరప్రభతో శ్రీమల యప్పస్వామి భక్తులకు దర్శనమిచ్చాడు. చంద్రోదయం కాగానే కలువలు వికసిస్తాయి. సాగరుడు ఉప్పొంగుతాడు. చంద్రకాంతుమణులు స్రవిస్తాయి. వాహన మండపం వద్ద రాత్రి 7గంటలకు కర్పూరహారతులిచ్చి అర్చకులు స్వామి వారి వాహనాన్ని ఆలయమాఢవీధుల్లో ఊరేగించారు. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఓ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు ,ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జెఇఓలు సదాభార్గవి, వీరబ్రహ్మం,ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

శ్రీదుర్గాదేవి అలంకారంలో చెంగాళమ్మ

సూళ్లూరుపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమాత పరమేశ్వరిదేవి శరన్నవరాత్రుల సందర్భంగా సోమవారం శ్రీదుర్గాదేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారి అలంకారానికి నెల్లూరుకు చెందిన గంగిశెట్టి సాయికుమార్ ఉభయకర్తలుగా వ్యవహరించారు. చండీ యాగానికి దబ్బల శ్రీమంత్‌రెడ్డి, హారిక దంపతులు ఉభయకర్తలుగా ఉన్నారు. సాయంత్రం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా గుహన్ డాన్స్ అకాడమి, గుమ్మిడిపూండి వారిచే నృత్య ప్రదర్శన అలరించింది. అమ్మవారికి పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి సారెలు తెచ్చే ప్రక్రియలో భాగంగా పరమేశ్వరి నగర్, సాయినగర్, వనంతోపు తదితర ప్రాంతాల నుంచి సాంప్రదాయబద్ధంగా మేళతాళాలతో, వీరజాటీలతో ప్రదర్శనగా వెళ్లి అమ్మణ్ణికి సారె సమర్పించారు. ఆలయ ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వహణ అధికారి ఆళ్ల శ్రీనివాసరెడ్డిలు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేటి నుంచి ప్రపంచ అంతరిక్ష
వారోత్సవాలు ప్రారంభం
- షార్‌లో ప్రారంభించనున్న తమిళనాడు గవర్నర్ రవి

శ్రీహరికోట (తడ), అక్టోబర్ 3 ప్రభాతవార్త

అంతరిక్ష విజ్ఞానాన్ని అందరికీ చేరవేయాలన్న లక్ష్యంతో మంగళవారం నుంచి ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను ప్రారంభిస్తున్నారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల ఆధ్వర్యంలో వారంరోజుల పాటు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రమైన సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ (షార్) శాస్త్రవేత్తల ఆధ్వర్యాన నాలుగు రాష్ట్రాలలో అంతరిక్ష వారోత్సవాలు జరుపుతున్నారు. అంతరిక్షం- స్థిరత్వం అనే నినాదంతో ఈ సారి వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. శ్రీహరికోటలోని ఎంఆర్ కురుప్పు ఆడిటోరియంలో మంగళవారం తమిళనాడు రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఈ ఉత్సవాలను ప్రారంభిస్తున్నట్లు షార్ యాజమాన్యం ప్రకటించింది. షార్ డైరెక్టర్ ఆర్కుమగం రాజరాజన్, వరల్డ్ స్పేస్ వీక్ ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు, ఎంఎస్ఏ డిప్యూటీ డైరెక్టర్ ఆర్.సెంథిల్‌కుమార్, ఇటీవల అసోసియేట్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆర్.వెంకటరామన్, షార్ కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి తదితరులు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు జరుగుతున్న ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పాండిచ్చేరి, ఒడిస్సా రాష్ట్రాల్లో ఎంపిక చేసిన విశ్వవిద్యాలయాల్లోనూ, తిరుపతి జిల్లాలోని మరో నాలుగు ప్రాంతాల్లోనూ, మొత్తం 8 చోట్ల ఈ సారి కార్యక్రమాలు జరుపుతున్నారు. ఆయా చోట్ల ఇస్రో ఆధ్వర్యంలో అంతరిక్ష ప్రగతి మీద విజ్ఞాన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణ కానున్నాయి. భవిష్యత్తులో జరగనున్న మానవ సహిత గగన్‌యాన్ ప్రయోగాన్ని గురించి మొబైల్ వాహనాల ద్వారా కూడా విస్తృతంగా ప్రచారం చేయనున్నారు.

సర్దుబాటా...! పోటీనా...!

ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరుగనున్న పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు!

సర్దుబాటే అంటున్న పిడిఎఫ్, పోటీకి తగ్గేదే లేదంటున్న ఎస్టీయు

చిత్తూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఫిబ్రవరి, మార్చి నెలల్లో జరుగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై ఉపాధ్యాయ సంఘాల వైఖరీపై స్పష్టత లేకుండా పోయింది. విజయవాడలో ఆదివారం పిడిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఉపాధ్యాయ సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు, కార్మిక సంఘాల సమావేశంలో రాష్ట్ర స్థాయి సంఘ నేతలు గత ఎమ్మెల్సీ ఎన్నికల తరహాలోనే ఈ సారి జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో సైతం యుటిఎఫ్, ఎస్టీయుల మధ్య సర్దుబాటు వుంటుందని ప్రకటించి రాయలసీమ తూర్పు, పశ్చిమ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసి ప్రకటించారు. రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయ సంఘాలు తీసుకొన్న ఈ నిర్ణయంతో జిల్లా స్థాయిలో కొన్ని ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రంలో ఫిబ్రవరి, మార్చి నెలల్లో ఉపాధ్యాయ, పట్టబద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. రాయలసీమ తూర్పు ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానాలతో పాటు రాయలసీమ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానాలు, ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ స్థానానికి విజయవాడలో జరిగిన సమావేశంలో అభ్యర్థులను ఖరారు చేశారు. రాయలసీమ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానం పరిధిలో ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు, రాయలసీమ పశ్చిమ ఎమ్మెల్సీ స్థానం పరిధిలోకి కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలు వస్తాయి. ప్రస్తుతం జరుగనున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో సైతం గత ఫార్ములాను అమలు చేసి మరోసారి నాలుగు ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవాలని నిర్ణయించి రాష్ట్ర స్థాయిలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను ఖరారు చేసినట్లు తెలిసింది. ఈ మేరకు ప్రస్తుతం జరుగనున్న తూర్పు నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పిడిఎఫ్(యుటిఎఫ్) బలపరచిన పి.బాబురెడ్డి, పట్టభద్రుల నికవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మీగడ వెంకటేశ్వరెడ్డిలను ఖరారు చేశారు. ఈ నియోజకవర్గ పరిధిలో ఎస్టీయు, ఇతర ఉపాధ్యాయ సంఘాలు పిడిఎఫ్ అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తారని రాష్ట్ర స్థాయి నాయకులు పేర్కొన్నారు. అలాగే రాయలసీమ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో ఎస్టీయు బలపరచిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తినరసింహారెడ్డి, పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజును ఖరారు చేశారు. ఈ నియోజకవర్గ పరిధిలో యుటిఎఫ్, ఇతర ఉపాధ్యాయ సంఘాలు ఎస్టీయు అభ్యర్థికి మద్దతు ప్రకటిస్తారని రాష్ట్ర స్థాయి నాయకులు పేర్కొన్నారు. అయితే జిల్లా స్థాయిలో పరిస్థితి వేరుగా వుంది. తూర్పు రాయలసీమ నియోజకవర్గ పరిధిలోని చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని జిల్లా ఎస్టీయు శాఖలు ఈ సారి జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానాల్లో తప్పకుండా పోటీ చేయాలని నిర్ణయించి తీర్మానం చేసి రాష్ట్ర స్థాయి ఎస్టీయు కార్యవర్గానికి పంపారు. ఈ మేరకు రాయలసీమ తూర్పు నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం నుండి ఎస్టీయు మద్దతుతో పోటీ చేయడానికి రాష్ట్ర ఎస్టీయు అసోసియేట్ అధ్యక్షుడు గంటామోహన్ రంగం సిద్ధం చేసుకొన్నారు. ఎస్టీయు అభ్యర్థిగా తప్పక పోటీలో వుంటానని భావించిన గంటామోహన్ ఇటీవల డిఇఓ శ్రీరామ్ పురుషోత్తంను కలిసి ఉపాధ్యాయ ఉద్యోగానికి రాజీనామా సైతం సమర్పించారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేయడంతో చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లోని ఎస్టీయు సంఘ నేతలు తీవ్ర అసంతృప్తితో వున్నారు. ఎస్టీయు నేతలు ఈ మూడు జిల్లాలో ఎస్టీయు నేతలను సర్దుబాటు చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాయలసీమ తూర్పు నియోజకవర్గ పరిధిలో పిడిఎఫ్ అభ్యర్థులకు మద్దతు ప్రకటించేలా చేస్తారా! లేక పోటీకి నిలుపుతారా! అనేది చూడాల్సి వుంది.

వేనాడు దీవిలో జనసందడి
ఘనంగా అల్లాతాత గంధోత్సవం

హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చి
ఎన్టీఆర్‌కు తీరని అన్యాయం
- మాజీ మంత్రి అమరనాథరెడ్డి ధ్వజం

చిత్తూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మార్చి ఆయన తండ్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హెల్త్ యూనివర్సిటీగా పెట్టడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్‌కు తీరని అన్యాయం చేసిందని రాష్ట్ర మాజీ మంత్రి, పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అన్నారు. కట్టమంచి వివేకానంద విగ్రహ ఆవరణలో ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పుపై జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మాజీ మేయర్ కఠారి హేమలతల ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ రిలే నిరాహారదీక్షకు హాజరైన మాజీ మంత్రి అమరనాథరెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ 1986 సంవత్సరంలో హెల్త్ యూనివర్సిటీని ప్రారంభిస్తే 1996లో అప్పటి సిఎం చంద్రబాబునాయుడు ఆ యూనివర్సిటీకి ఎన్టీర్ యూనివర్సిటీగా నామకరణం చేశారన్నారు. 22 సంతవ్సరాల అనంతరం ప్రస్తత సిఎం ఆ పేరును తీసివేయడం దారుణమన్నారు. సత్వరం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి మార్చిన పేరుతో తొలగించి ఎన్టీఆర్ పేరును కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ రిలే నిరాహారదీక్షలో రాష్ట్ర దేశం కార్యనిర్వాహక కార్యదర్శి వెంకిటీల సురేంద్రకుమార్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కాజూరు బాలాజీ, జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, నగర పార్టీ అధ్యక్షుడు శశికర్‌బాబు, ప్రధాన కార్యదర్శి రఘు, రాష్ట్ర దేశం బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి షణ్ముగం, రాష్ట్ర దేశం మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జహంగీర్‌ఖాన్, కార్పొరేటర్ ఆశోక్, మాజీ కార్పొరేటర్ వసంత్‌కుమార్, దేశం నాయకులు దుర్గాచౌదరి, వెంకటేష్‌యాదవ్, శంకర్, ఈశ్వర్, వరలక్ష్మీ, నాగలక్ష్మీ, శ్రీదుర్గ, ప్రియాంక, రాణిమ్మ తదితరులు పాల్గొన్నారు.

5న కైలాస సదన్
ప్రారంభానికి సన్నాహాలు

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్మించిన 125గదుల సత్రాల కైలాససదన్

శ్రీకాళహస్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో సుమారు రూ.12కోట్లతో చేపట్టిన 125గదుల కైలాస సదన్ ను ఈ నెల 5న ప్రారంభోత్సవానికి దేవాదాయశాఖ అధికారులు సిద్ధం చేస్తున్నారు. యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు చేస్తున్నారు.గత నెల 21న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తిరుపతి జిల్లా పర్యటన సందర్భంగా ప్రారంభోత్సవం చేయించాలని భావించారు.కానీ వీలు పడలేదు. దాంతో స్థానికంగా భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిగణలోకి తీసుకొని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనంరెడ్డి ద్వారానే ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

కైలాససదన్ కథా కమామీషు:

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తుల సౌకర్యార్థం గత ప్రభుత్వం 2017లో ఇక్కడ వంద గదుల సత్రాలను నిర్మించుటకు తీర్మానించారు. అప్పటి దేవాదాయశాఖ మంత్రి మాణిక్యాల రావు చే భరద్వాజ తీర్థంలో ఆహ్లాద కర వాతావరణంలో సత్రాల నిర్మాణానికి నిర్ణయించారు. అయితే భవనాలకు శంకుస్థాపన చేయటానికి వచ్చిన సమయంలో 125 గదులుగా మార్చారు. అంచనాలను రూ.12కోట్లకు పెంచారు. ఈ భవనాల నిర్మాణం పూర్తి అయి రెండు సంవత్సరాలు దాటింది. అయినా ప్రారంభోత్సవం చేయలేదు. కొత్త ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలైనా ప్రారంభోత్సవానికి నోచుకోలేదు.ఈ భవనాలను రూ.9.7కోట్ల అంచనాలతో నిర్మించారు. ఇందులో ఫర్నిచర్ కోసం రూ.1.2కోట్లు కేటాయించారు. ప్రహరి గోడ నిర్మాణానికి రూ.70వేలు మంజూరు చేసారు. ఎసిలకు రూ.60వేలు కేటాయించారు. గతంలో ఇక్కడకు వెళ్ళాలంటే సరైన మార్గం ఉండేది కాదు. అయితే గత రెండేళ్లలో చక్కటి సిమెంటు రోడ్డును రూ.3కోట్లతో నిర్మించారు.ఈ ప్రాంతం ఎంతో ఆహ్లాదకరంగా మారింది. ఇక్కడే టిటిడిచే రూ.5కోట్లతో నిర్మించిన డార్మెంటరీలున్నాయి. కైలాస సదన్ ప్రారంభమైతే ఈ ప్రాంతాలకు కొత్త శోభ చేకూరుతుంది.

భక్తుల సదుపాయం కోసం . . .

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తుల సదుపాయం కోసం తిప్పలు పడుతున్నట్లు నిత్యం విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. వారాతంలో రద్దీ పెరుగుతుంది.దాంతో ప్రైవేటు లాడ్జిలు నిలువు దోపిడికి పాల్పడుతున్నారు.దాంతో ఈ సమస్యను గుర్తించిన శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి ఆలస్యం చేయకుండా ప్రారంభోత్సవం చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించారు.

సిఐ దురుసుగా ప్రవర్తించారన్న సంఘటనపై విచారణ

శ్రీకాళహస్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి అర్బన్ సిఐ అంజూయాదవ్ గత 30వ తేదీ రాత్రి ఓ రెస్టారెంట్ వద్ద ధనలక్ష్మిపై దురుసుగా ప్రవర్తించారన్న సంఘటనపై అడిషనల్ ఎస్‌పి విమలకుమారి సోమవారం రాత్రి విచారణ చేపట్టారు. జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు ఆమె శ్రీకాళహస్తిలోని జ్ఞానప్రసూనాంబ సదన్‌లో విచారణ చేపట్టారు. మొదట మీడియాలో వచ్చిన అంశాలపై విచారణ జరిగింది.

మంగళవారం కూడా విచారణ జరపనున్నారు. ఎవరైనా ఈ అంశాన్ని గురించి చెప్పవచ్చని ఎఎస్‌పి తెలిపారు.

ఉష్ణోగ్రతలు
3/10/2022

- తిరుపతి 32 డిగ్రీలు
- చిత్తూరు 34 డిగ్రీలు
- మదనపల్లి 28 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 34 డిగ్రీలు
- వెంకటగిరి 34 డిగ్రీలు
- గూడూరు 35 డిగ్రీలు

బంగారం ధరలు
3/10/2022

22 క్యారెట్స్ 1గ్రాము రూ. 4,705

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,133

కోడిగ్రుడ్ల ధరలు
3/10/2022

కోడిగ్రుడ్డు :రూ.5.50
1 డజను: రూ.66.00

సమాజ క్షేమమే ఆర్యవైశ్యుల ధ్యేయం

-మంత్రి పెద్దిరెడ్డి

పుంగనూరు, అక్టోబరు 3 ప్రభాతవార్త :
ఆర్యవైశ్యులు తమజీవనోపాధితో పాటూ సమాజక్షేమమే ధ్యేయంగా వ్యాపారాలను నిర్వహించడం అనాదిగా సాగుతున్న సంప్రదాయమని అట్టివారి కులదేవత కన్యకాపరమేశ్వరీదేవి వారి పాలిట కల్పవృక్షదేవతగా భాసిల్లుతోందని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం సతీ సమేతంగా ఆయన పట్టణంలోని శ్రీకన్యకాపరమేశ్వరీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా

దుర్గాష్టమి రోజున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి అమ్మవారి పూజలలో పాల్గొన్నారు. సంఘ చైర్మన్ కెర్లేపల్లి బాలసుబ్రహ్మ ణ్యం, దొంతి వెంకటేష్, ఇట్టాభానుప్రకాష్, పిఎల్ శ్రీధర్‌లు మం త్రి దంపతులతో పాటూ, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర జానపదకళల అకాడమీ చైర్మన్ కొండవీటి, పిఎంకే ఉడా చైర్మన్ వెంకటరెడ్డియాదవ్, తితిదే బోర్డు మెంబరు పోకల అశోక్‌కుమార్, పాటూ మున్సిపల్ చైర్మన్ అలీంబాషా, నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

– ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

చిత్తూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త:
అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించేలా లక్ష్యంతో సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విధులు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. 17వ డివిజన్ పరిధిలోని మసీదు మిట్టలో సోమవారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. పథకాలు అందుకొన్న లబ్దిదారులతో మాట్లాడి పథకాలు అందాయా! లేదా! అని అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి అందిన సమస్యలను సత్వరం పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేయర్ అముద, డిప్యుటీ మేయర్లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డిలు, టౌన్ బ్యాంకు చైర్మన్ రామ్‌గణేష్, చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు జ్ఞానజగదీష్, రమణ, అంజలిరెడ్డిలు, కార్పొరేటర్లు పూర్ణ, చల్లముత్తు, మధురెడ్డి, కో–అప్షన్ సభ్యులు చందు, కోలాకిరణ్‌లు, వైకాపా నాయకులు శిరీష్‌రెడ్డి, హేమారెడ్డి, లోకేష్‌రెడ్డి, హేము, హరి, చిట్టి, శేఖర్, రాజు, రవి, కుమార్, ప్రేమ్, వాసు, అంజత్, మస్తాన్, మునిస్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన సోమవారోత్సవాలు

రామకుప్పం, అక్టోబర్ 3 ప్రభాతవార్త

స్థానిక శ్రీ సుబ్రమణ్యస్వామి ఆలయంలో సోమవారోత్సవాలు ఘనంగా ముగిశాయి. గతంలో ఎన్నడూలేని విధంగా ఈసారి ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు కావడులు, తలనీలాలు సమర్పించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండాపోలీసులు, ఆలయకమిటీ సభ్యులు తగు చర్యలు చేపట్టడంతో ఉత్సవాలు

రామకుప్పంలో తెదేపా నేతల రిలే నిరాహార దీక్ష

రామకుప్పం, అక్టోబర్ 3 ప్రభాతవార్త

ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ పేరు మార్పు అర్థరహిత ం అని కుప్పం తెదేపా ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, చం ద్రబాబు కార్యదర్శి మనోహర్ పేర్కొన్నారు. సోమవారం హెల్త్ వర్సిటీ పేరు మార్పుకు నిరసనగా రామకుప్పంలో దేశం నేతలు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈసందర భ్రంగా వారు మాట్లాడుతూ 1986లో మొదలైన వర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగింపును తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. 1998లో అప్పటిసిఎం చంద్రబాబునాయుడు వర్సిటీకి ఎన్టీఆర్ పేరు పెట్టారని నేడు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్టీఆర్ పేరు తొలగించడం తగదన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆనందరెడ్డి, నరసింహులు, మాజీ అధ్యక్షుడు ఆంజనేయరెడ్డి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, నేతలు గోపీనాథ్, రవి, సత్యేంద్రశేఖర్, శాంతారాం, త్రిలోక్, చిన్నికృష్ణ, చలపతి, శ్రీనివాసులురెడ్డి, పట్ర నారాయణ, గంట్లగౌడు, రామూర్తి, టివి రవి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇంటి పట్టాలు

పాలసముద్రం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

పాలసముద్రం మండలం వనదుర్గాపురం గ్రామ పంచాయతీ పరిధిలో ఇళ్ళు లేని అర్హులైన నిరుపేదలందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలని జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గురప్రసాద్ తహసిల్దారు బాబును విన్నవించారు. దీనిపై స్పందించిన తహసిల్దారు బాబు వనదుర్గాపురం విఆర్ఓ రమణయ్య, ఎస్‌కెఆర్ పురం విఆర్ఓ తంగరాజులను అర్హులను గుర్తించి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ విషయంపై సోమవారం విఆర్ఓలు వనదుర్గాపురం గ్రామంకు విచ్చేసి అర్హులైన ఇళ్ళులేని నిరుపేదలు ఇంటి పట్టాల కోసం తహసిల్దారును కలిసి అర్జీలు అందజేయాలని, ఈ అర్జీలను పరిశీలించి అర్హులైన వారికి ఇళ్ళ పట్టాలు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విఆర్ఓలు ఇంటి పట్టాల మంజూరు కోసం స్థలాలను పరిశీలించారు.

126 కర్నాటక టెట్రా మద్యం ప్యాకెట్లు స్వాధీనం

- ఇద్దరి అరెస్టు

చిత్తూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త:
చిత్తూరు రూరల్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు సోమవారం బంగారుపాళ్యం మండల పరిధిలోని జాతీయ రహదారిలో పాలమాకులపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో నిర్వహించి వాహనాల అకస్మిక తనిఖీలో 126 కర్నాటక టెట్రా మద్యం ప్యాకెట్లు పట్టుబడ్డాయి. చిత్తూరు రూరల్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్స్‌పెక్టర్ జి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ తనిఖీల్లో ఇద్దరు వ్యక్తులు పట్టుబడగా వారి నుండి ఎక్సైజ్ పోలీసులు ఒక స్కూటీని స్వాధీనం చేసుకొని ఆ వాహనంలో 30 కర్నాటక టెట్రా మద్యం ప్యాకెట్లు పట్టుకొని బంగారుపాళ్యం హరిజనవాడకు చెందిన

గుర్రాలతేజ(19)ను అరెస్టు చేశారు. అలాగే స్కూటిని వెంబడిస్తు వస్తున్న ఓ టాటా ఇండికా కారును నిలుపుదల చేసి ఎస్ఇబి అధికారులు తనిఖీ చేస్తే అందులో 96 కర్నాటక టెట్రా మద్యం ప్యాకెట్లు లభ్యం అయ్యాయి.
ఈ వాహనం నడుపుతున్న గుర్రాల ఉదయ్‌కిరణ్(22)ను ఎస్ఇబి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ దాడుల్లో చిత్తూరు రూరల్ సర్కిల్ ఎస్ఇబి ఇన్స్‌పెక్టర్ చంద్రశేఖర్, ఎస్ఐ మోహన్‌బాబు, బిఎంకృష్ణయ్య, జె.సుబ్రమణ్యంగౌడులు, కానిస్టేబుళ్ళు వీరాస్వామి, కృష్ణవేణి, మమత, శ్వేత, మధు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

కొత్తపేటలో క్షుద్రపూజల కలకలం

కుప్పం, అక్టోబర్ 3 ప్రభాతవార్త

కుప్పం పట్టణం కొత్తపేట ప్రాంతంలో సోమవారం క్షుద్రపూజల కలకలం రేకెత్తింది. దీంతో ఆ ప్రాంత ప్రజలు కొంత భయాందోళనలకు లోనవుతున్నారు. కొత్తపేటలో మూడు మార్గాలు కలిసే చోట ఉన్న రోడ్డుపైఒవృత్తం గీసి అందులో పసుపు, కుంకుమలు చల్లి మట్టి కుండను సైతం ఉంచడంతో ఇక్కడ ఎవరో క్షుద్రపూజలు చేశారని స్థానికులు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. నడిరోడ్డులో గతంలో ఎప్పుడూలేని విధంగా పూజలు చేసిన ఆనవాళ్లు కన్పించడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

విశాఖ ఎక్స్‌ప్రెస్‌రైలుకు టిడిపి నేతల పూజలు

కుప్పంరూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

బెంగళూరు – విశాఖపట్నం మధ్య తిరిగే సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు సోమవారం కుప్పంలో తెలుగుదేశం పార్టీ నేతలు పూజలు నిర్వహించి లోకో పైలట్లను సత్కరించారు. ఈ రైళ్లను కుప్పంలో స్టాపింగ్ ఇవ్వాలని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు రైల్వే ఉన్నతాధికారులకు లేఖ రాయడంతో రైళ్ల స్టాపింగ్ కేటాయించడం హర్షదాయకమని టిడిపి ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. కుప్పంలో స్టాపింగ్ ఇవ్వడం పట్ల రైల్వే అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చంద్రబాబు కార్యదర్శి మనోహర్, రాష్ట్ర నేత గోపీనాథ్, నేతలు డా॥ వెంకటేష్, సత్యేంద్రశేఖర్, బేటప్పనాయుడు, శాంతారాం, బాబు, కౌన్సిలర్లు సోమశేఖర్, జిమ్‌దాము, సెల్వరాజ్, సురేష్‌కుమార్, నేతలు జయరాంనాయుడు, మురళి, వేణు, సతీష్, నరేష్, గిరి తదితరులు పాల్గొన్నారు.

రజకుల గ్రామబహిష్కరణ హేయమైన చర్య

కుప్పం, అక్టోబర్ 3 ప్రభాతవార్త
శ్రీకాకుళం జిల్లా బావువా గ్రామంలో రజక కులస్తులపై పెత్తందార్లు వివక్ష చూపి గ్రామ బహిష్కరణకు తీర్మానం చేయడం దారుణమని కుప్పం రజక సంఘం నేతలు రంగనాథ్, నరసింహులు, దయాకర్, విశ్వ పేర్కొన్నారు. గ్రామ బహిష్కరణ అనాగరిక చర్య అని కులవృత్తి చేసే రజకులను అవమానించడం దారుణమన్నారు. ఈచర్యలకు కారకులైన వారిపై తగు చర్యలు తీసుకుని రజకుల మనోభావాలు దెబ్బతినకుండా అధికారులు, ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

కెసి హాస్పిటల్‌చే ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

కుప్పంరూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

కుప్పం పట్టణంలో కెసి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి రెండవ వార్షికోత్సవం సందర్భంగా మల్లానూరు ఎస్ఎల్ఎన్ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన లభించింది. ఈసందర్భంగా ఆస్పత్రి చైర్మన్ డా॥ మంజునాథ్ మాట్లాడుతూ పేదలకు తక్కువ ఖర్చుతోనే అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో తెచ్చామన్నారు. ఈసందర్భంగా సుమారు 400మందికి ఉచితంగా వైద్ య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఐదు రోజులకు మందులు, మాత్రలు పంపిణీ చేశారు. గర్భిణులకు ఉచిత కన్సల్టేషన్, ఎఎన్‌సి స్కాన్, ఇసిజి, చక్కెర వ్యాధి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

లోకో పైలట్లను సత్కరించిన జగదీష్‌బాబు

కుప్పంరూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త

కుప్పం మీదుగా వైజాగ్ – బెంగళూరు మధ్య తిరిగే రైలు లోకో పైలట్లను సోమవారం సాయంత్రం సాయిమాతా సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్‌బాబు ఘనంగా సత్కరించారు. కుప్పంలో రైళ్ల స్టాపింగ్ కేటాయించడం పట్ల రైల్వే ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టౌన్‌బ్యాంక్ మాజీ చైర్మన్ పివి ఉపేంద్రకుమార్, నేతలు ఆర్వీఎం రాజా, సతీష్‌కుమార్, ఎజి లక్ష్మీపతి, నాగరాజాచారి, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు డివిజన్

సూళ్లూరుపేట, కోట, వెంకటగిరి, బాలాయపల్లి దొరవారిసత్రం,

భక్తిశ్రద్ధలతో చండీ యాగం

సూళ్లూరుపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని శ్రీవెంగాళమాతా పరమేశ్వరి దేవస్థానంలో శరన్నవ రాత్రులను పురస్కరించుకొని సోమవారం చండీ యాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ముందుగా దేవస్థానం ప్రాంగణంలో గోమాతకు పూజలు చేసిన అనంతరం యాగ మండపంలో వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య చండీ యాగం నిర్వహించారు. మధ్యాహ్నం పూర్ణాహుతితో యాగం ముగిసింది. మున్సిపల్ చైర్‌పర్సన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, హారిక దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కార్యనిర్వహణఅధికారిఆళ్లశ్రీనివాసరెడ్డి, కళత్తూరు జనార్ధన్‌రెడ్డి, ముప్పాళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, వంకా దినేష్, బండి సునీత, ఎంఎం పద్మజ, కర్లపూడి సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బంగారుచీర దుర్గాదేవి అలంకారంలో ముత్యాలమ్మ తల్లి

చిల్లకూరు అక్టోబర్ 3 ప్రభాతవార్త

దేవి నవరాత్రులలో భాగంగా 8 వ రోజు ముత్యాలమ్మ తల్లికి అభిషేకాలు ,చండీపారాయణం నిర్వహించారు. అనంతరం ముత్యాలమ్మ అమ్మవారు బంగారు చీర అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అదే విధంగా సాయింత్రం వేదపండితులచే లక్షకుంకుమార్చన నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి దుర్గాదేవి అలంకారంలో పులివాహనంపైన కొలువుదీరి మాడవీదులలో అర్ధరథంపై ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమానికి వరగలి గ్రామానికి చెందిన ముత్యాలమ్మ ఆలయ మాజీ చైర్మన్ వేమారెడ్డి మురళీమోహన్‌రెడ్డి దంపతులు ఉదయకర్తలుగా వ్యవహరించారు. అదే విధంగా కలవకొండ గ్రామంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీ, చెంచులక్ష్మీ అమ్మవార్లకు రామారెడ్డిపాళెం గ్రామంలో వెలసియున్న శ్రీమహాలక్ష్మమ్మ అమ్మవారికి దేవి నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అదే విధంగా కనుపూరు గ్రామంలో వెలసిన బాలగుర్నాధస్వామికి దాతల సహాయంతో వెండి కవచంలు బహుకరించారు. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఇఒ కె.నవీన్‌కుమార్ ఉత్సవాలు పర్యవేక్షించారు.

ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు

సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి

చంద్రగిరి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

పంచాయతీలో ప్రజా అవసరా లకు అనుగుణంగా ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు సర్పంచ్ ముద్దికుప్పం రూపరామమూర్తి తెలిపారు. స్థానిక పాత మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో సంక్షేమ కార్యక్రమాలకు ఎంపిక కాబడిన లబ్దిదారుల వివరాల నివేధికను వినిపించారు. పంచాయతీలో అభివృద్ధి పనులపై చర్చించి, ఇప్పటికే ప్రారంభించిన పనులను వివరించారు. అదేవిధంగా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకై ప్రాధాన్యతాక్రమంలో చేపట్టనున్న పనుల వివరాలను వినిపించారు. పారిశుధ్యం, మంచినీరు వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎంపిటిసి బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, పంచాయతీ ఈఒ మహేశ్వరయ్య, వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్యంపై చేతులెత్తేసిన సర్పంచులు

- పత్తాలేని స్వచ్ఛభారత్ కార్యక్రమాలు

కోట, అక్టోబర్ 3 ప్రభాతవార్త
ఖజానా ఖాళీగా ఉంది. ఖాతాల్లో నిధులు సున్నా. చేతుల్లో చిల్లిగవ్వ లేదు. చేసిన పాత పనుల బిల్లులకే దిక్కులేదు. పారిశుధ్య పనులు చేసేది ఎలాగని గ్రామాల సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైసా లేకుండా పారిశుధ్య పనులు చేసేదెలాగని వాపోతున్నారు. 14, 15వ ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం వాపసు తీసుకోవడంతో రోజువారీగా చేపట్టే కార్యక్రమాలు పంచాయతీలలో ఆగిపోయాయి. ఏడాది క్రితం చేసిన పనులకే బిల్లులు రాలేదని సర్పంచులు వాపోతున్నారు. తాగునీటికి నిధులు లేక అవస్థలు పడుతున్నారు. వీధి దీపాల మరమ్మతులు, మురికి కాలువల నిర్మాణం, పంచాయతీ సిబ్బందికి జీతాలు, మురుగు కాలువను శుభ్రం చేయడంలాంటి పనులు చేయలేక సతమతం అవుతున్నారు. గత నెల 15వ తేదీ

నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహించాల్సిన స్వచ్ఛభారత్ కార్యక్రమాలు కూడా నామమాత్రంగా నిర్వహించారు. పంచాయతీల్లో నిధులు లేకుండా ఎక్కడ నుంచి ఖర్చు చేయాలని సర్పంచులు తెగేసి చెబుతున్నారు. దీంతో కార్యక్రమాలు మండలంలో ఎక్కడా సాగలేదు. కొత్త కాలువల నిర్మాణానికి నిధుల్లేవు. ఉన్న కాలువలు శిథిలమై మురుగు రహదారులపై ప్రవహిస్తోంది. కోటలో వీధులు దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. దోమలు ప్రబలి విషజ్వరాలు వ్యాప్తి చెందుతున్నారు. సొంత డబ్బులతో పార్టీలో గెలిచి ప్రజల వద్ద అవమానానికి గురవుతున్నామని పలువురు సర్పంచులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికేఖర్చుపెట్టిపైసాబిల్లు రాకపోవడంతో ఏమి చేయాలో అర్థంకాని పరిస్థితిఉందని మండలంలోని పలువురు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీలో ఉన్నామ న్న పేరే తప్ప మనసుపెట్టి పనులుచేయలేకపోతున్నామనిపలువురు సర్పంచులు వాపోతున్నారు.

డా॥పసుపులేటి హరిప్రసాద్‌చే వాహన బేరర్లకు 3 లక్షల కానుక!

తిరుపతి ప్రెస్‌క్లబ్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

కలియుగ వైకుంఠం శ్రీ తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని, స్వామివారి ఉత్స వ మూ ర్తులను మోసే వాహన బేరర్లకు 3 లక్షల రూ॥ల కానుకను బోత్ హాస్పిటల్ అధినేత డా॥పసుపులేటి హరిప్రసాద్ టిటిడి ఈఓ ధర్మారెడ్డి చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా డా॥హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాలలో 7వ రోజైన సూర్యప్రభ వాహనం రోజున లక్ష రూ॥ల చొప్పున తన సోదరులు పసుపులేటి శివప్రసాద్, పసుపులేటి వెంకటేశ్వరప్రసాద్‌లతో కలిసి వాహన బేరర్లకు కానుకగా అందచేయడం ఆనవాయితీగా వస్తోందన్నారు. గత రెండేళ్లుగా కరోనా నేపథ్యంలో బ్రహ్మోత్సవాలు జరగనందున ఆ రెండు లక్షలతో పాటు ఈ ఏడాది లక్షతో కలిపి 3 లక్షల రూ॥లు ఈ ఏడాది బ్రహ్మోత్సవాల సందర్భంగా బేరర్లకు అందచేయడం జరిగిందన్నారు.

రామచంద్రాపురంలో ఘనంగా దుర్గాష్టమి వేడుకలు

రామచంద్రాపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:
దుర్గాష్టమి వేడుకలను సోమవారం రామచంద్రాపురంలో ఘనంగా నిర్వహించారు. సి.రామాపురం సమీపంలోని శ్రీ బ్రహ్మశ్రీ ఆశ్రమంలో శ్రీగురువానంద గురూజీ ఆధ్వర్యంలో దుర్గాదేవికి వైభవంగా పూజలు నిర్వహించారు. పరమాలలో ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్ స్వామీజీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అమ్మవారిని నూతన వస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో అందంగా అలంకరించి పరమాల, మిట్టకండ్రిగ, కుప్పం గ్రామవీధులలో మేళతాళాలు, బాణాసంచా పేలుస్తూ ఊరేగించారు. అమ్మవారికి తహశీల్దార్ జి.సి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది, మిట్టకండ్రిగ సచివాలయ సిబ్బంది సారె సమర్పించారు. గ్రామాలలో మహిళలు అమ్మవారికి పసుపు కుంకుమలు సారెగా సమర్పించి, కర్పూర నీరాజనాలర్పించారు.

పిసిసి డెలిగేట్‌గా యార్లపల్లి గోపి గౌడ్

తిరుపతి ప్రెస్‌క్లబ్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు యార్లపల్లి గోపి గౌడ్ పిసిసి డెలిగేట్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు అఖిల భారత కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ చైర్మన్ మధుసూధన్ మిస్త్రీ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా గోపి గౌడ్ మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడు డా॥చింతామోహన్, ఏఐసిసి ప్రెసిడెంట్ సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకు కృతజ్ఞతలు తెలుపుతున్నాని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని గోపి గౌడ్ తెలిపారు.

రాజ్యశ్యామలాదేవి అలంకరణలో మరకతశక్తి కాళీమాత

రామచంద్రాపురం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

రాయలచెరువు సమీపంలో వెలసిన శ్రీశక్తిపీఠంలో శ్రీ మరకశక్తి కాళీమాత సమవారం రాజ్యశ్యామలాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ సిద్ధేశ్వరానంద భారతి స్వామి ఆధ్వర్యంలో అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. నూతన పట్టువస్త్రాలు, పలురకాల పుష్పాలతో అమ్మవారిని దేదీప్యమానంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం మాతాజీ శ్రీ రమ్యానందభారతి భక్తులకు మరకత కాళీమాత విశిష్టతను వివరించారు.

శ్రీదుర్గాదేవి అలంకారంలో వాటంబేడు విశాలాక్షి

తడ, అక్టోబర్ 3 ప్రభాతవార్త
తడ మండలం వాటంబేడులోని పురాతన శివాలయం ప్రసన్న విశాలాక్షి సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం దుర్గాష్టమి వేడుకలు కన్నులపండువగా నిర్వహించారు. ఆలయ పాలక మండలి చైర్మన్ వేనాటి గజేంద్రరెడ్డి ఆధ్వర్యంలో ఈ సారి దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం మహాశివునికి ఇష్టమైన రోజు కావడంతో ఉదయం నుంచి అభిషేకాలు మొదలయ్యాయి. విశాలాక్షి అమ్మవారిని శ్రీదుర్గాదేవి అలంకారంతో పూజించారు.

దుర్గాష్టమి సందర్భంగా వాటంబేడుతో పాటు సమీప గ్రామాల భక్తులు పాల్గొన్నారు. చినమాంబట్టులోని శ్రీగంగా అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరాలయంలోనూ సోమవారం దుర్గాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఆలయంలో సౌభాగ్యలక్ష్మి అలంకారంతో అమ్మవారిని పూజించారు.
ఆలయ కమిటీ చైర్మన్ చేజర్ల మునిశ్రీనివాసులు ఆధ్వర్యంలో చినమాంబట్టులో శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. గ్రామంతో పాటు అపాచీ పరిశ్రమ పరిసర ప్రాంతాల నుంచి చినమాంబట్టు ఆలయానికి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చి పూజలు చేశారు.

పోలీసులను అడ్డం పెట్టుకుని దాడులు చేయడం తగదు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

పవిత్రపుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి పట్టణంలో పోలీసులను అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడం తగదని నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి అన్నారు. రెండు రోజుల క్రితం పట్టణంలోని వివిఎంపల్లికి చెందిన రామకృష్ణపై ఇదే వివిఎంపల్లికి చెందిన వ్యక్తులు దాడిచేసి గాయపరచిన విషయం విదితమే. ఈనేపథ్యంలో గాయపడిన రామకృష్ణ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి ఆస్పత్రికి చేరుకుని రామకృష్ణను పరామర్శించారు. ఈసందర్భంగా జరిగిన విషయాలను రామకృష్ణనుంచి తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పోలీసులును అడ్డం పెట్టుకుని అధికారపార్టీ నాయకులు దౌర్జన్యాలు చేయడం ఎన్నడూ లేదన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ నమ్మి ఓట్లేసిన ప్రజలను నట్టేటముంచిన

ప్రభుత్వం ఒక్క వైకాపాదే అన్నారు.ప్రశాంతమైన పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తి నేడు రౌడీ రాజ్యాంగా మారిందని దుయ్యబట్టారు. రాను న్న కాలంలో ఎఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డికి ప్రజలే తగిన బుద్ధిచెప్తారన్నారు. తమను నమ్ముకున్న కార్యకర్తలు, నాయకులకు ఎన్నడూ అండగా ఉంటామని తెలిపారు. అంతేకాకుండా అర్బన్ సిఐ అంజూయాదవ్ తన తీరును మార్చుకోవాలన్నారు. పోలీసులు వ్యవస్థ అంటే గౌరవం ఉందని అయితే దాన్ని అధికార పార్టీ నాయకులు అండగా మలచుకుని తప్పుడుదారిలో వెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టౌన్ సిఐ తమ తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, నాయ కులపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రామకృష్ణపై దాడిచేసిన వారిని వెంటనే అరెస్టుచేసి రిమాండ్‌కు పంపాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విజయకుమార్, రాష్ట్ర కార్యదర్శులు గాలిచలపతినాయుడు, దశరథా చారి, రెడ్డివారి గురవారెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పోలూరు శ్రీనివాసు లురెడ్డి, ముని రాజయాదవ్, మాజీ పాలసరఫరా ఛైర్మన్ రావిళ్ళము నిరాజనాయుడుపలువురు తెదేపా యువత, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

శ్రీకాళహస్తి,అక్టోబర్ 3 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని బజారువీధిలో వెలసిన వాసవి కన్యకాపర మేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న దసరా మహోత్సవాల్లో భాగంగా సోమవారం నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ నృత్యప్రదర్శనల్లో వాకచర్ల వాసవి,వంశికల భరతనాట్యప్రదర్శన ఎంతో ఆకట్టుకుంది.చిన్నారులు నృత్య ప్రదర్శన చేస్తుంటే సభికులు ఎంతో అనందించారు.

పరామర్శలు-పలకరింపులు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి సోమవారం పట్టణంలోని 16వ వార్డు తెలుగుదేశంపార్టీ నాయకులు షబ్బీర్ ఇటీవల మృతిచెందడంతో వారి ఇంటికి వెళ్ళి కుటుంబసభ్యులైన మస్తాన్‌ను పరామర్శించి తాము అండగా ఉంటామని భరోసాఇచ్చారు. అనంతరం పలుకుటుంబాలఇంటివద్దకు వెళ్ళి పరామర్శించారు.

శీతలాంబ అమ్మవారి ఆలయంలో పూజలు

శ్రీకాళహస్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త

పట్టణంలోని కొత్తపేటలో వెలసిన శీతలాం బ అమ్మవారి ఆలయంలో దుర్గాష్టమి సందర్భ ంగా తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి ప్రత్యేకపూజలు నిర్వహిం చుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. అనం తరం ఆలయ పూజారులు సుధీర్‌రెడ్డికి అమ్మ వారి తీర్థప్రసాదాలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శెంజిగరం. సుప్రజ, వేలు, పట్టణ పార్టీ అధ్యక్షుడు విజయకుమార్, మునిరాజయాదవ్, ప్రకాష్‌నాయుడు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై స్పందించకపోతే చర్యలు తప్పవు..ఎంఎల్‌ఏ

తొట్టంబేడు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

సమస్యలపై స్పందించకపోతే చర్యలు తప్పవని, జగనన్న సంక్షేమ పథకాలు అర్హులంద రికీ జగనన్న సంక్షేమ పథకాలు అందాలని ఎంఎల్‌ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి అధికారుల ను, వాలంటీర్లను ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వంలో భాగంగా సోమవారం తొట్టం బేడు మండలంలోని బసవయ్యపాళెం సచివాలయ పరిధిలోని పాత బసవయ్యపాళెంరోడ్డు, క్రైస్తవ మిట్ట, జ్ఞానమ్మకండ్రిగ, అరుంధతీవాడలో ఈసందర్భంగా గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా గ్రామాల్లో ఎంఎల్‌ఏకు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ ఇంటింటికి తిరుగుతూ అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయా?లేదా? అని ఆరాతీశారు. మూడేళ్ళలో వైకాపా ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సాగిన కార్యక్రమంలో అర్హత ఉన్న వారందరికీ త్వరలోనే ప్రభుత్వ పథకాలు అందించాలని వాలంటీర్లను ఆదేశించారు. అర్హులైన వారికి పథకాలు అందించడంలో వివక్షత చూపితే సహించేది లేదని వాలంటీర్లను, అధికారులను ఎంఎల్‌ఏ హెచ్చరించారు.అనంతరం ఎంఎల్‌ఏను గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలోసర్పంచ్ నాగమణి, సింగిల్ విండో అధ్యక్షులు గుడ్లూరుమోహన్‌కిషోర్‌నాయుడు, మాజీ జడ్పీటిసి వెంకటాచలం,తొట్టంబేడు సర్పంచ్ సుబ్బయ్య, మాజీ సర్పంచ్ మునిరత్నం, హరి, గంగాదరం,పలువురు వైకాపా నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

దుర్గమ్మకు గణనాధుని పట్టువస్త్రాల బహూకరణ

కాణిపాకం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

విజయవాడ దుర్గా మల్లేశ్వరి అమ్మవారి దేవస్థా నంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయ కస్వామి దేవస్థానం తరపున సోమవారం పట్టువస్త్రా లను సమర్పించారు. ప్రతిఏటా దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కాణిపాకం దేవస్థానం తరపున స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించడం ఆనవాయితీ. ఈమేరకు కాణిపాకం ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎంవి.సురేష్‌బాబు, ఆలయ అధికారులు, అర్చకులు సోమవారం విజయవాడ చేరుకుని అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. పట్టువస్త్రాలను సమర్పించేందుకు విజయవాడ దుర్గ మల్లేశ్వరి దేవస్థానంకు చేరుకున్న వీరికి ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరు మంగళవాయిద్యాల నడుమ నూతన పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకువెళ్ళి ఆలయంలో అందజేశారు. వీటిని అమ్మవారికి అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాణిపాకం ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్ రమేష్‌తో పాటు వేదపండితులు పాల్గొన్నారు.

మైనర్ బాలిక అదృశ్యంపై కేసు నమోదు

తవణంపల్లె, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

మండలంలోని దిగువ మోదలపల్లెలో ఓ మైనర్ బాలిక అదృశ్యమైన ఘటనపై సోమవారం కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై ప్రసాద్ తెలిపారు. దిగువ మోదలపల్లె అరుందతివాడకు చెందిన 17 ఏళ్ళ మైనపర్ బాలిక ఆదివారం గ్రామంలోని కిరాణా షాపుకు వెళ్ళివస్తానని చెప్పి ఇంటి నుండి వెళ్ళి తిరిగి రాలేదని తెలిపారు. బాలిక కోసం చుట్టుపక్కల వెతికినా కన్పించకపోవడంతో బాలిక తల్లిదండ్రులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలపిఆరు.ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు.

వరసిద్ధుని సన్నిధిలో రాష్ట్ర హైకోర్టు జడ్జి

కాణిపాకం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు కుటుంబసమేతంగా సోమవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలి కి దర్శన ఏర్పాట్లు చేపట్టారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదాలను, శేషవస్త్రాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలో కూడా ప్రత్యేకపూజలు నిర్వహించారు. వారి వెంట ఆలయ ప్రోటోకాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యుద్ధ భారాలు ప్రజలపై మోపవద్దు!

కార్మికులకు వేతనాలు పెంచండి : సిఐటియు డిమాండ్

తిరుపతి ప్రెస్‌క్లబ్,అక్టోబర్ 3 ప్రభాతవార్త:

యుద్ధ భారాలు ప్రజలపై మోపవద్దని,అమెరికా సామ్రాజ్యవాదాన్ని యావత్ ప్రపంచ ప్రజానీకం ఎదుర్కోవాలని,నిజ వేతనాలు పడిపోతున్న తరుణంలో..కార్మికులకు వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి డిమాండ్ చేశారు.ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం తిరుపతి సిఐటియు జిల్లా కార్యాలయంలో 'యుద్ధ భారాలు ప్రజలపై మోపవద్దు' అనే అంశంపై సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ రష్యా-ఉక్రెయిన్ మధ్య జరుగుతున్న యుద్ధానికి కారణం అమెరికా అనుసరిస్తున్న విధానాలేనని మండిపడ్డారు.అమెరికా కారణంగా రష్యా,ఉక్రెయిన్ రెండు దేశాలు తీవ్రంగా నష్టపోయాయన్నారు.రెండు దేశాల మధ్య చిచ్చు పెట్టడం కారణంగా రెండు దేశాలకు ఆయుధాలు అమ్మడం,దాని నుండి అబ్బి పొందటం అమెరికా మొదటి నుండి అనుసరిస్తున్న విధానమేనన్నారు.ఆ రెండు దేశాల మధ్య జరిగే యుద్ధాన్ని సాకుగా చూపి ప్రధాని మోడీ దేశంలో పెట్రోల్,డీజిల్ ధరలను విపరీతంగా పెంచడం దారుణమన్నారు.సిఐటియు జిల్లా నేత వందవాసి నాగరాజు మాట్లాడుతూ అమెరికన్ సామ్రాజ్యవాదానికి మోడీ ప్రభుత్వం ఎర్ర తివాచీ పరచి,అమెరికాకు బి-టీమ్‌లా మారి అయినదానికి కాని దానికి పొరుగు దేశాలతో కాలుదువ్వుతోందని దుయ్యబట్టారు.మతాన్ని,కులాన్ని,భాషను,ప్రాంతాన్ని,యుద్ధాన్ని సాకుగా చూపుతూ ప్రజల్లో చీలికలు తేవడం కోసం తీవ్రమైన ప్రయత్నం జరుగుతోందన్నారు.కావున కేంద్రం అనుసరిస్తున్న విధానాలను ప్రజలందరూ ఐక్యంగా ఎదుర్కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.సిఐటియు నగర అధ్యక్షుడు టి.సుబ్రహ్మణ్యం అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయచంద్ర,సిఐటియు నగర కార్యదర్శి ఆర్.లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి వికాసం అభివృద్ధి కావాలంటే వ్యాయామం అవసరం

- మాజీ ఎమ్మెల్యే హేమలత

కేవీబీ పురం, అక్టోబరు 3 ప్రభాతవార్త:

వ్యక్తి వికాసం అభివృద్ధి కావాలంటే వ్యాయామం తప్పనిసరని మాజీ ఎమ్మెల్యే హేమలత తెలిపారు. మండలంలోని కళత్తూరు పంచాయతీలో కళత్తూరు దళితవాడలో ఆదివారం రాత్రి అంబేడ్కర్ కబడ్డీ టోర్నీ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా టోర్నీ టీమ్‌లను టాస్ వేసి ప్రారంభించారు. ప్రభుత్వం ప్రారంభానికి ముందు మాజీ ఎమ్మెల్యే హేమలతకు భారీగా స్వాగతం పలికారు. టోర్నమెంట్ టాస్ ప్రారంభానికి ముందు కావలసిన అంబేడ్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యతో పాటు వ్యాయామం అవసరమని, అభివృద్ధి కార్యక్రమాలు టోర్నమెంట్‌లో క్రీడలకు నేను ముందుంటానని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అర్హత కమిటీ అధ్యక్షులు మునస్వామియాదవ్, పార్టీ టీం ఆర్గనైజింగ్ గోవర్ధన్‌దొరై, పరమశివయ్య, వెంకటేశ్వరులు, మాజీ ఎంపీటీసీ పరమశివయ్య, భరత్, స్థానిక యూత్ నాయకులు పాల్గొన్నారు.

శిల్పారామంలో వేడుకగా దసరా సంబరాలు

తిరుచానూరు,అక్టోబర్ 3 ప్రభాతవార్త:

స్థానిక శిల్పారామంలో దసరా సంబరాల్లో భాగంగా సోమవారం కోటి మాస్టర్ వారి బృందంచే సినీ,జానపద నృత్యాలు సభికులను ఎంతగానో అలరించాయి.దసరా వచ్చిందయ్యో..సరదా తెచ్చిందయ్యో,అమ్మా దుర్గా భవాని,బుల్లెట్టు బండెక్కి వచ్చెత్తవా,నాటు నాటు వీర నాటు,జయ జయ బాలయ్య తదితర అంశాలకు గాను కేశవ,భవ్య,శృతి,మానస,ఉష,రాజు కళాకారులు తమ నృత్య ప్రదర్శనలిచ్చారు.అనంతరం కళాకారులకు శిల్పారామం పరిపాలనాధికారి ఖాదర్‌వల్లీ ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందచేశారు.

గణపతి దేవా శుభాలు కలిగించు

తిరుపతి,అక్టోబర్ 3ప్రభాతవార్త:

వినాయకసాగర్‌లోని సంకల్పవరసిద్ధివినాయక స్వామికి సోమవారం వినాయకనిమజ్జన కమిటీ ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు కమిటీ సభ్యులు గుండాలగోపీనాథరెడ్డి, చెంగారెడ్డి, సుబ్రమణ్యంరెడ్డి, జేజిరెడ్డి, మల్లారపు రవిప్రసాద్ భక్తులకు ప్రసాదాలు పంపిణీచేశారు.

జగన్‌రెడ్డి ప్రభుత్వంలో

యువత మత్తుకు బానిసలయ్యారు! -తెలుగుయువత నిరసన

తిరుపతి,అక్టోబర్ 3ప్రభాతవార్త:

రాష్ట్రంలో మూడున్నరేళ్లలో అభివృద్ధిలో గాక గంజాయి విక్రయాల్లో మొదటిస్థానం లో ఉందని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు ఎద్దే వాచేశారు. పరిశ్రమలు రాక, ఉద్యోగాలు లేక యువత నిరుద్యోగంతోమత్తుకుబానిసలుగామారేలా చేశారన్నారు.సోమవారం తెలుగుయువత ఆధ్వర్యంలోమద్యంబాటిళ్ళతో యువత నాయకులు కృష్ణయాదవ్, పెరుమాళ్, సందీప్,వెంకటేశ్రెడ్డి,శ్రీరామ్, ఆర్‌పి శ్రీనివాసులు తదితరులు నిరసన తెలిపారు.

సాంబ్రాణిస్వామి ఆశ్రమానికి బియ్యం వితరణ

శ్రీకాళహస్తి,అక్టోబర్ 3 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలోని సాధువులకు, పాదచారులకు, చిన్నారి పిల్లలకు రోజూ భోజనాలు, పాలు అందిస్తున్న సాంబ్రాణి స్వామి ఆశ్రమానికి సోమవారం ఎటియస్‌యూత్ కార్యకర్తలు 51బస్తాల బియ్యాన్ని వితరణగా అందించారు. సోమవారం శ్రీకాళహస్తీశ్వరాల యధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు జన్మదిన సందర్భంగా ఆయన అభిమానులు పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో టూరిస్టుబస్టాండు సమీపంలో సాంబ్రాణి స్వామి,అంబలిస్వామి, స్వయంభువు నూతనంగా ఆశ్రమాన్ని ఏర్పాటు చేసారు. ఆయన భక్తుల భాగస్వామ్యంతో సామాజిక కార్యక్రమాలతో పాటు పేదల ఆకలి దప్పులు తీర్చేకార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో ధనయాదవ్,ప్రసాద్, మాజీ కౌన్సిలర్ కంఠా ఉదయ్‌కుమార్,బాలాగౌడ్, కోళ్ళూరు హరినాయుడు, ప్రసాద్, కళ్యాణ్,వేడాం బాలలు పాల్గొన్నారు. బియ్యాన్ని స్వయంభువు అంబలిస్వామికి అందించారు.

వాడివేడిగా తూకివాకం గ్రామసభ

రేణిగుంట, అక్టోబరు 3 ప్రభాతవార్త:

తూకివాకం సచివాలయంలో సోమవారం జరిగిన గ్రామసభ ఆద్యంతం వాడి వేడిగా సాగింది.పలు సమస్యలు సభలో చర్చకు వచ్చాయి. ప్రతి సమస్యకు సర్పంచ్ మునిశేఖర్‌రెడ్డి, కార్యదర్శి షణ్ముగం సమాధానాలు చెప్పారు. ఎంపీటీసీ ఆనందరావు, సర్పంచ్ మునిశేఖర్‌ల మధ్య జరిగిన వాగ్వాదం చిలికి చిలికి గాలివానగా మారింది. మాజీ ఎంపీటీసీ వైకాపా సీనియర్‌నేత నాగ సుబ్రహ్మణ్యంరెడ్డి పంచాయతీ వైఫల్యాలను ఎండగట్టారు. ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే ప్రశ్నించాల్సిన నైతికత పంచాయతీకి లేదా అన్నారు. పంచాయతీ పరిధిలో ఇద్దరు వ్యక్తులు తమ స్థలాలకు ఉన్న ప్రహరీగోడను పగులగొట్టి ఎక్స్‌టెన్సన్ చేసి మరలా కడుతుంటే అధికారులు ఏం చేస్తున్నారంటూ నిలదీశారు. గ్రామసభ

ఎంపీటీసీ, సర్పంచ్‌ల మధ్య వాగ్వాదం

నిర్వహిస్తుంటే ప్రజలకు ఎందుకు తెలియజేయలేదని కార్యదర్శిని నిలదీశారు. కార్యదర్శి స్పందిస్తూ సచివాలయంలో వలంటీర్ వ్యవస్థ ఉన్నదని వలంటీర్ల ద్వారా గ్రామస్థులకు తెలియజేశా మన్నారు. కాంపౌండ్ వాల్స్ నిర్మాణం విషయంలో చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామ పంచాయతీలో సుస్థిర అభివృద్ధి, శాశ్వత అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. సర్పంచ్ మునిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సహాయ సహకారాలతో పంచాయతీని అభివృద్ధి పథంలో తీసుకుపోతున్నానని చెప్పారు. ఎక్కడ ఎవరు ఎలాంటి సమస్యలు చెప్పిన వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. గ్రామసభలో ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు మెంబర్లు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తిరుపతి డివిజన్

పట్టభద్రుల ఎమెల్సీ ఎన్నికలలో కంచర్ల శ్రీకాంత్‌ను గెలిపించండి

-మాజీ మంత్రి అమర్నాధరెడ్డి

తిరుపతిరూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

తూర్పు రాయలసీమ పట్టభద్రుల శాసన మండలి అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గెలిపించాలని మాజీ మంత్రి అమర్నాధరెడ్డి కోరారు. చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి పులివర్తి నాని ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదుపై సోమవారం టిడిపి పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి అమర్నాధరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలపరిచిన తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ శ్రీకాంత్‌ను గెలుపుకు కృషి చేయాలని టిడిపి శ్రేణులకు పిలుపు నిచ్చారు. వీలైనంతగా పట్టభద్రుల ఓటరు నమోదు చేయించాలని తెలిపారు. చంద్రగిరి టిడిపి అభ్యర్థి పులివర్తి నాని మాట్లాడుతూ తూర్పు రాయలసీమలో ఎక్కువశాతం మంది పట్టభద్రులను ఓటర్లు చేర్పించి, డాక్టర్ శ్రీకాంత్‌ను గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, తిరుపతిరూరల్ టిడిపి అధ్యక్షుడు ఎ.ఈశ్వరరెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యధర్శులు, క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జిలు, రాష్ట్ర, పార్లమెంటరీ నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు, మహిళనాయకులు పాల్గొన్నారు.

"మహాగౌరి" అలంకరణలో అష్టమ దుర్గ

చంద్రగిరి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

తొండవాడ గ్రామ పంచాయతీ పరిధిలో వెలసిన శ్రీ ఉగ్రప్రత్యంగిరాదేవతా పీఠంలో దేవీ నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని అమ్మవారు సోమవారం మహాగౌరి అలంకరణలో అష్టమ దుర్గ అవతారియై భక్తులకు దర్శనమిచ్చారు. ఇందులో భాగంగా పీఠాధిపతి సూరి స్వామి ఉదయం 6 గంటల నుండి 7.30 గంటల వరకు అమ్మవారికి అభిషేకం, విశేష అలంకరణ గావించారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఆలయ ఆవరణలోని అమ్మవారి సన్నిధిలో మహాగౌరి హోమం (చండి హోమం) జరిపించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని అమ్మవారికి మ్రొక్కులు తీర్చుకున్నారు.

-సింహ వాహనంపై శ్రీ మిట్ట గంగమ్మ

శ్రీశ్రీశ్రీ మిట్టగంగమ్మ వారు రాజరాజేశ్వరి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక ద్వారకా నగర్‌లో వెలసియున్న మిట్ట గంగమ్మ వారి ఆలయంలో దేవీ నవరాత్రి మహోత్సవాలను ఆలయ ధర్మకర్త మొక్కల చంద్రశేఖర్ రెడ్డి వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం అమ్మవారు రాజరాజేశ్వరి అలంకరణలో సింహ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

వైసీపీ నాయకుడి మృతికి సంతాపం

పుత్తూరురూరల్, అక్టోబరు 3 ప్రభాతవార్త:

పుత్తూరు మండలం కేబీఆర్‌పురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ప్రసాద్ తండ్రి మునస్వామి సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంత్రి రోజా సోదరులు కుమారస్వామిరెడ్డి గ్రామానికిచేరుకుని మునస్వామి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని పరామర్శించారు. పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయనతోపాటు తెలుగు యాదవ మహాసభ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నాలోకనాథం, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

కామాక్షి శివ పూజ అలంకరణలో శ్రీ కామాక్షిదేవి

పుత్తూరురూరల్, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

పుత్తూరు పట్టణంలోని పలు ఆలయాల్లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. కార్వేటినగరం రోడ్డులోవెలసిన శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయంలోకామాక్షిదేవి, కామాక్షి శివ పూజ అలంకరణలో అలంకరించారు. ఉభయదాతగా పుత్తూరు ఎంఎస్ఎం నగర్‌కు చెందిన రియల్ ఎస్టేట్ టి.గజపతినాయుడు వ్యవహరించారు. ఆలయ చైర్మన్ కొడగంటి రమేష్‌బాబు, గ్రామదేవత ఆరేటమ్మ ఆలయంలో ఆరేటమ్మ శ్రీ సరస్వతీదేవి అలంకరణలో అలంకరించారు. ఉభయదాతగా పుత్తూరు మండపం వీధికి చెందిన శ్రీ లలితమ్మ కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఆలయ చైర్మన్ మనోహర్‌రెడ్డి, ద్రౌపదీదేవి సమేత శ్రీ ధర్మరాజుస్వామి ఆలయంలో ద్రౌపదీదేవి మూలవర్లు, సంతాన లక్ష్మి అలంకరణలో అలంకరించారు. ఉభయదాతగా పుత్తూరు కేఎన్ రోడ్డుకు చెందిన పూల వ్యాపారి చైతన్యకుమారి సి.మోమన్(ఆలయ పూజారి) మల్లీశ్వరి(లేట్ శ్రీ శేఖర్)లు వ్యవహరించారు. ఉత్సవ విగ్రహానికి శ్రీ కామాక్షి అలంకరణలో అలంకరించారు. ఉభయదాతగా గేటు పుత్తూరు డి.గీత, పి.పవన్‌కుమార్, ధన్విస్, సాయి వ్యవహరించారు. ఆలయ చైర్మన్ మోహన్ శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఉత్సవ విగ్రహానికి అష్టభుజ దుర్గ అలంకరణ, మూలవర్లకు రజిత కవచ అలంకరణలో అలంకరించారు. ఆలయ అర్చకులు పిడతల రఘునాథ శర్మ, ఆలయ చైర్మన్ మహేశ్వరరావు, ఓంశక్తి ఆలయం వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలోకూడా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. అలాగే మండల పరిధిలోని ఎగువకనకంపాళెం గ్రామంలో వెలసిన శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు, అర్చనలు చేశారు. గేటు పుత్తూరు వీవర్స్ కాలనీలో వెలసిన శ్రీ అంకాళపరమేశ్వరి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.భక్తులతో ఆలయాలు కిటకిటలాడుతున్నాయి. అనంతరం తీర్థ ప్రసాదాలు అందించారు.

శ్రీ లక్ష్మీ కనకదుర్గమ్మ చల్లగా కరుణించమా

పుత్తూరురూరల్, అక్టోబరు 3 ప్రభాతవార్త:

పుత్తూరు మున్సిపల్ పరిధిలోని రాచపాళెం(ఈశ్వరాపురం) కొండమీద వెలసిన శ్రీ లక్ష్మీ కనకదుర్గమ్మ ఆలయంలో అమ్మవారికి విశేష అభిషేకాలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ డా. ఎస్.ప్రకాష్‌రాజు, నేడు 4వ తేదీ అమ్మవారికి మహా పాలాభిషేకం, 5వ తేదీ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు అలంకరణలు, అన్నదానాలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

జానపద వృత్తి కళాకారులకు గుర్తింపు కార్డుల పంపిణీ

పుత్తూరురూరల్, అక్టోబరు 3 ప్రభా

బ్రహ్మోత్సవాల్లో నేడు 04.10.2022, మంగళవారం

ఉదయం 7-11గంటలు"రథోత్సవం"

శ్రీనివాసుడి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదవరోజు ఉదయం స్వామివారు రథోత్సవంపై ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. ఉభయ దేవేరులతో మయలప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్టింపజేసి ఆలయ వీధులలో విహరింపజేస్తారు.

రాత్రి 7-9గంటలు"అశ్వవాహనం":

బ్రహ్మోత్సవాల్లో చివరి వాహనంగా అశ్వవాహనం జరుగుతుంది. జంతువులలో మిక్కిలి వేగం గల జంతువు అశ్వం. అనాదిగా మానవుడు అశ్వాలను వాహనాలుగా వినియోగించాడు.

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల

అభయహస్తం... బంగారుగద ధరించి

సూర్యప్రభపై మలయప్ప దర్శనం

తిరుమల,అక్టోబర్ 3 ప్రభాతవార్తప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండలవాడు అర్చనామూర్తిగా వరదహస్తంతో భక్తులను కటాక్షిస్తున్నాడు. ఆయనకు జరుగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో సోమవారం ఉదయం ఉత్సవమూర్తి మలయప్పస్వామిని అభయహస్తంతో ,మరోచేతిలో బంగారుగద ధరించినట్లు అలంకరించారు.

సోమవారం ఉదయం సప్తాశ్వ రూఢుడైన మలయప్ప సూర్యప్రభను అధిరోహించి మత్స్యనారాయణుడుగా తిరుమాఢ వీధుల్లో విహరించాడు. సూర్యుడు స్వయంప్రకాశితమైన సూర్యదేవుడ్ని వాహనంగా చేసుకున్న శ్రీనివాసుడు సప్తఅశ్వాలు లాగుతున్నట్లుగా రూపొందించిన సూర్యప్రభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చాడు. సూర్యుడు సకలరోగ నివారకుడు. ఆరోగ్యకారకుడు. సూర్యప్రభ వాహనంపై కొలువుదీరిన మత్స్యనారాయణుడిని దర్శించుకున్న భక్తులకు ఇతోధిక భోగభాగ్యాలు, సత్సంతానసంపదలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయి. వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, బోర్డుసభ్యులు మారుతీప్రసాద్, మూరంశెట్టి రాములు, మధుసూదన్‌యాదవ్, ఢిల్లీ స్థానిక సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఆలయ డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, ఆలయ పేష్కార్ శ్రీహరి, విజిఒ బాలిరెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.

-విశేషంగా "స్నపనతిరుమంజనం":

ఏడుకొండల్లో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో ఏడవరోజు సోమవారం మధ్యాహ్నం 1గంట నుండి 3గంటలవరకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి రెండవ విశేష స్నపనతిరుమంజనం జరిగింది.

"మహారథోత్సవాన్ని" విజయవంతం చేద్దాం

తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి: కోనేటిరాయునికి ఏడుకొండల్లో అత్యంత వైభవంగా జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో ప్రధానమైన మహారథోత్సవం టిటిడి,పోలీసు,టిటిడి విజిలెన్స్, ఇంజనీరింగ్ విభాగాలు సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేసేలా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, సివిఎస్ఓ నరసింహకిశోర్ చర్యలు తీసుకున్నారు. మంగళవారం ఉదయం 7గంటలకు రథోత్సవం జరగనుండటంతో తీసుకోవాల్సిన ఏర్పాట్లు, భద్రతా చర్యలపై బ్రహ్మోత్సవసెల్‌లో అధికారులతో సమీక్షించారు. రథోత్సవానికి విశేషసంఖ్యలో భక్తులు వచ్చే అవకాశంవుందని, దీనిని దృష్టిలో వుంచుకుని అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, రథచక్రాలవద్దకు భక్తులు రానీయకుండా గట్టి భద్రత చేపట్టాలని అదికారులకు సూచనలుచేశారు.

-"బంగారుగొడుగు"ఊరేగింపు:

సప్తగిరీశుని బ్రహ్మోత్సవాల్లో చివరగా ఎనిమిదవరోజు ఉదయం జరిగే రథోత్సవానికి పైన అలంకరించేందుకు బంగారుగొడుగు సోమవారం సాయంత్రం మిరాశీదారులు టిటిడి అధికారులకు అందజేశారు.

అమ్మవారి ఆలయంలో ప్రముఖులు

తిరుచానూరు,అక్టోబర్ 3 ప్రభాతవార్త: తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారిని సోమవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రవీణ్‌కుమార్,అలాగే తెలంగాణ మంత్రి మల్లారెడ్డి తమ కుటుంబ సమేతంగా వేర్వేరు సందర్భాలలో దర్శించుకున్నారు. దర్శనార్థం వచ్చిన వీరికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.అనంతరం వేద మండపం వద్ద వేదాశీర్వచనం,అమ్మవారి తీర్థ ప్రాదాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ లోకనాధం, ఏఈఓ ప్రభాకర్‌రెడ్డి,సూపరింటెండెంట్ మధు,ఏవిఎస్ఓ శైలేంద్రబాబు,తిరుచానూరు ఎస్ఐ జగన్నాధం, అర్చకులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో మౌళిక సదుపాయాలు కల్పించండి

జగనన్న ఇంటి నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే, మేయర్

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 3, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న జగనన్న హౌసింగ్ కాలనీ ఇంటి నిర్మాణ పనులను సోమవారం సాయంత్రం ఏర్పేడు మండలం చిందేపల్లి, రేణిగుంట సమీపంలో వున్న జీ పాలెం లే అవుట్‌ను హౌసింగ్ అధికారులు, నగర పాలక అధికారులతో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, మేయర్ శిరీషలు పరిశీలించి ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని సిమెంటు, ఇటుక, గుల్ల, కమ్మిలు అందుబాటులో ఉండాలని నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని ఆదేశించారు. పేదలకు సొంతింటి కల సహకారం చేయుటకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సంకల్పం, పేదలందరికీ సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అనతరం మేయర్ శిరిష మాట్లాడుతూ జగనన్న కాలనీలో ఇంటి నిర్మాణంతో పాటు పాఠశాలలు, పార్కులు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు, పచ్చని మొకకలతో సుందరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. హౌసింగ్ అధికారులు, నగర పాలక ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకి అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉప మేయర్ ముద్ర నారాయణ, ఉపకమిషనర్ చంద్రమౌళేశ్వర రెడ్డి, నగర పాలక ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈ గోమతి, మహేష్, హౌసింగ్ అధికారులు ఉన్నారు.

ఎంపి గురుమూర్తి, రాజేష్‌లచే జూడో కిట్లు ప్రదానం

తిరుపతి(క్రీడ), అక్టోబర్ 3, ప్రభాతవార్త : తిరుపతి ఎంపి గురుమూర్తి, జెన్ అకాడమి అండ్ జిల్లా జూడో సంఘం గౌరవధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు భాను ప్రకాష్ రెడ్డిల చేతుల మీదుగా గుజరాత్‌లో జరుగుతున్న 36వ నేషనల్ గేమ్స్‌లో పాల్గొనే ఏపి జూడో జట్లుకి ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, కార్యదర్శి ఆర్‌కె పురుషోత్తంలు ఇచ్చిన కిట్లు జూడో క్రీడాకారులకు అందజేసారు. గురుమూర్తి క్రీడాకారులు ఎస్. ఖాసింబి, కె. అస్విని, ఇ. రఘు, టి. అరుణ్ కుమార్, జె. హర్షవర్ధన్, కోచ్ చీనేపల్లి కిరణ్ కుమార్, మేనేజర్ బి. శ్రీధర్‌లను అభినందించారు. నేషనల్ గేమ్స్‌లో మంచి ప్రతిభను ప్రదర్శించి మెడల్స్‌తో తిరిగిరావాలని రాజేష్, భానుప్రకాష్‌రెడ్డిలు అన్నారు. నేషనల్ గేమ్స్‌లో జూడో క్రీడ అక్టోబర్ 7 నుంచి 11 వరకు జరుగుతుందన్నారు.

కరుణించవమ్మా..కనకదుర్గమ్మా..

శ్రీకాళహస్తి, అక్టోబర్ 3 ప్రభాతవార్త : దసరా మహోత్సవాల్లో భాగంగా దుర్గాష్టమి సందర్భంగా సోమవారం అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈనేపథ్యంలో శ్రీకాళహస్తి మండలం వేడాం గ్రామంలో వెలసిన అమ్మవారు వనదుర్గాదేవిగా, ఏడుగంగమ్మల అమ్మవారు, ముత్యాలమ్మ అమ్మవారు మహాగౌరి అలంకారాల్లో దర్శనం ఇవ్వగా, దుర్గాంబకొండపై వెలసిన అమ్మవారు దుర్గాదేవిగా, బంగారమ్మ ఆలయంలో అమ్మవారు దుర్గాదేవిగా, శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దుర్గాదేవి దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వగా భాస్కరపేటలో వెలసిన చాముండేశ్వరి అమ్మవారు భద్రకాళీదేవిగా దర్శనం ఇవ్వగా, బహదూరుపేటలో వెలసిన నల్లగంగమ్మ అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో దర్శనం ఇచ్చారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన అమ్మవారి ఆలయం ఎదురుగా ఏర్పాటుచేసిన బొమ్మలకొలువులో అమ్మవారు మహాగౌరీగా దర్శనం ఇచ్చారు.

వాహనసేవలో సూర్యకుటుంబం ప్రత్యేక ఆకర్షణ

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

కలియుగవైకుంఠంలో శ్రీవేంకటేశ్వరస్వామివారికి కన్నులపండువగా సాగుతున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఏడవరోజు సోమవారం ఉదయం సూర్యప్రభవాహనసేవలో సూర్యకుటుంబంలా కళాకారులు దుస్తులు ధరించి రావడం భక్తులను ఆకట్టుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలముందు టిటిడి ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో కళాబృందాల ప్రదర్శనలు భక్తులకు ఆధ్యాత్మికానందం కలిగించాయి. తూర్పుగోదావరిజిల్లాకు చెందిన గరుడాద్రివాసా భజనమండలి కళాకారులు సూర్యకుటుంబంపై ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, వివిధ రాశుల్లో సూర్యసంక్రమణం విశిష్టతను తెలిపారు. ఇందులో సప్తఅశ్వాలు, ద్వాదశాదిత్యులు, సూర్యుని తల్లి అదితి, తండ్రి కశ్యపుడు, అత్త ప్రహ్లాది, మామ విశ్వకర్మ, సూర్యుని భార్య సంజ్ఞాదేవి, సంతానం మనువు,యముడు, అశ్వనీదేవతలు,యమున, సూర్యుని శిష్యులు మనువు, యాజ్ఞవల్క్యుడు,హనుమంతుడు ఆయా తెలుగునెలల్లో సూర్యుడు సంక్రమించే విధానాలు తదితర వివరాలు కళ్లకు కట్టినట్లు చూపారు. అలాగే కర్నాటక కళాకారులు రామాయణం ఘట్టంలోని వేషధారణలతో అలరించారు. వీరిలో సీతారామలక్ష్మణులు,హనుమంతుడు, రావణాసురుడు తదితర వేషాలతో కళాకారులు అభినయించారు. పాండిచ్చేరి కళాకారులు కాళియాట్టం అంశాలతో రూపకాలు, కోలాటాలు ప్రదర్శించారు. కళాకారులు వివిధ రకరకాల కళారూపాలతో శ్రీనివాసునికి నీరాజనం సమర్పించారు.

నమోదేవి దుర్గే శివే భీమనాదే...!

దుర్గే భర్గ సంసర్గే-సర్వభూతాత్మవర్తనే...!
నిర్మమేనిర్మలేనిత్యే-నిత్యానందపదేశివా...!!

బోయకొండ(చౌడేపల్లి), అక్టోబర్ 13 ప్రభాతవార్త : శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మ దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం శరవన్నవ రాత్రిలో భాగంగా అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించారు. ఉదయాన్నే అమ్మవారికి వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేకాభిషేకం, విశేష అలంకరణ గావించారు. అనంతరం నిర్వహించబడ్డ పలు హోమాలు భక్తులను అలరించాయి. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సోదరుడు కుమారుడు వేణుగోపాల్‌రెడ్డి, యుకాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ దంపతులు అమ్మవారిసేవలో పాల్గొన్నారు. వారితోపాటు ఉభయదారులకు ఆలయ ఛేర్మన్ మిద్దింటి శంకరనారాయణ, ఇఒ చంద్రమౌళిలుఅమ్మవారి పవిత్ర తీర్థ ప్రసాదాలు, చిత్ర పటాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చక, అధికార, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీపద్మావతీ అమ్మవారి అలంకరణలో

"మిస్ ఏపి ఫ్యాషన్ ఐ కాన్" -శ్రీ మూలస్థాన ఎల్లమ్మ వాహన సేవలో ప్రత్యేక ఆకర్షణగా "భావన"

చంద్రగిరి, అక్టోబర్ 3 ప్రభాతవార్త: కలియుగ వైకుంఠవాసుడైన శ్రీనివాసుడి అర్ధాంగి శ్రీ పద్మావతీ అలంకరణలో మిస్ ఏపి ఫ్యాషన్ ఐ కాన్ భావన విశేషంగా ఆకట్టుకున్నారు. చంద్రగిరి, బాలాజీ నగర్‌కు చెందిన గోపికృష్ణ, లక్ష్మీ దంపతుల కుమార్తె భావన శ్రీ పద్మావతీ మహిళా యూనివర్శిటీలో బయోటెక్నాలజీ ఇంటిగ్రేటెడ్ కోర్సు ద్వితీయ సంవత్సరం చదువుతూ ఫ్యాషన్ ప్రపంచంలో తనదైన శైలిలో రాణిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్వామి వారి పట్ల తన భక్తిప్రపత్తులతో మ్రొక్కులను తీర్చుకునేందుకై శ్రీపద్మావతి అమ్మవారి అలంకరణతో స్వామి వారిని దర్శించుకున్నారు.

దుర్గాదేవిగా గంగమ్మ

దేవీనవరాత్రుల్లో తిరుపతి గంగమ్మతల్లి సోమవారం దుర్గాదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది.

ప్రభాతవార్త-తిరుపతి

ఘనంగా ధర్మకర్తల మండలి చైర్మెన్ జన్మదిన వేడుకలు

శ్రీకాళహస్తి,అక్టోబర్ 3 ప్రభాతవార్త : శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు జన్మదిన వేడుకల్ని అభిమానులు, ఎటియస్‌యూత్,వైకాపా పార్టీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఆయన జన్మదిన సందర్భంగా భారీ ఎత్తున సామాజిక కార్యక్రమాల్ని నిర్వహించారు.15 చోట్ల అన్నదానాలు, ఇతర సామాజిక కార్యక్రమాల్ని నిర్వహించారు. ఉదయం ఆలయ వేదపండితులు ఆయన్ను స్వామి అమ్మవార్ల ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు.పలు చోట్ల కార్యక్రమాలకు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసారు.ఈ సందర్భంగా శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసులు సామాన్య కుటుంబం నుంచి అంచెలంచెలుగా ఎదిగారని అభినందించారు. ఆయనకు శివయ్య పరిపాలనా సేవా భాగ్యం లభించిందన్నారు.ఈ సందర్భంగా ఆయన అనుచరులు ప్రతి ఒక్కరుసేవా భావంతో ముందుకు సాగాలన్న సంకల్పంతో సూచనలు చేసే శ్రీనివాసులు అభిమతానికి అనుగుణంగా అనుచరులు సేవా కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు.ఆయన జన్మదిన సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో శాసనసభ్యుడు వైయస్ఆర్ సర్కిల్, ఆర్‌టిసి బస్టాండు,ఆటోయూనియర్ అసోసియేషన్, శ్రీకాళహస్తి టైలర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కార్యక్రమాల్ని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి ప్రారంభించారు. ఎటియస్ యూత్ శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన రక్త దాన శిబిరంలో ఆయన కుమార్తెతో పాటు కుటుంబ సభ్యులు రక్తదానాన్ని అందించారు. పట్టణంలో 52 చోట్ల వివిధ సేవా కార్యక్రమాల్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఏరియా ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం వీల్ చైర్లు అందించారు. రోగులకు పండ్లు,రొట్టెలు అందించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో చెట్టు నాటారు.కార్యక్రమాల్లో వైకాపా నాయకులు పగడాల రాజు, మాజీ ఎంపిపి ప్రకాష్‌యాదవ్, ఉన్నం వాసుదేవనాయుడు సెన్నీరుకుప్పం శేఖర్, మొగరాల గణేష్, హరినాధ్‌నాయుడు, కోందూరు నంద, కంఠా ఉదయ్‌కుమార్, గరికపాటి చంద్ర, ముని, లక్ష్మీపతి, జుంలేషా, మాతయ్య, నాని,మైనం పాటి మస్తాన్, టైలర్‌అసోసియేషన్ జిల్లా నాయ కుడు చాన్‌బాషా, ధన,తీగల చిన్న,పవన్, సూరి, కళ్యాణ్,ప్రసాద్, తేజ, స్థానిక టైలర్స్ అసోసియేష్ అధ్యక్షులు సుబ్రమణ్యం,శ్రీనివాసులు, ఆర్‌టిసి నాయకులు ధర్మకర్తల మండలి సభ్యులు సాధనమునస్వామి, జయశ్యాం, మహీధర్‌రెడ్డి, పెద్దిరెడ్డి,మల్లికార్జున్‌రెడ్డి, పసల సుమతి, కొందూరు సునీతి, రమాప్రభ, లక్ష్మీ,చెంచులత, మునిలక్ష్మీ,ప్రత్యేకాహ్వానితులు జూలుగంటి సుబ్బారావు, చింతా మణి పాండు, పవన్‌కుమార్, శ్రీదేవి, శోభ తదితరులు పాల్గొన్నారు.

అల్లాతాత గంధోత్సవం ఘనం

తడ, అక్టోబర్ 3 ప్రభాతవార్త : తడ మండలం వేనాడు దీవిలోని అల్లాతాత గంధోత్సవానికి భక్తుల సందడి నెలకొంది. సోమవారం ఉదయం నుంచి ఈ దీవికి భక్తులు తరలి వస్తున్నారు. ఈ సారి రాజకీయాల కారణంగా ప్రచారం కొరవడినప్పటికీ భక్తజనం తామున్నామంటూ గంధోత్సవానికి హాజరు కావడం విశేషం. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నుంచి శ్రీహరికోట మార్గంలో అధిక సంఖ్యలో వాహనాలు కనిపించాయి. అటకానితిప్ప నుంచి వేనాడు మార్గానికి సరైన రోడ్డు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. ఈ సారి ప్రభుత్వం కూడా ముందుగా ఏర్పాట్లు చేయలేని కారణంగా 10 కిలోమీటర్ల రోడ్డును వాహనాల రాకపోకలకు అనుకూలంగా మరమ్మతులు చేపట్టలేకపోయారు. 632 సంవత్సరాల చరిత్ర కలిగిన వేనాడు దర్గా వద్ద ఇటీవల పర్వ దినాలు, గంధోత్సవాలకు భక్తులు ఎక్కువమంది తరలి రావడం ఆనవాయితీగా మారింది. వేనాడు బాబాగాను, హజరత్ షేక్ దావూల్ షావలిగాను, కరమతుల్లాగాను, ప్రత్యేకించి అల్లాతాతగాను పిలువబడుతున్న 144 అడుగుల పొడవు ఉన్న ఈ దర్గా వద్ద భక్తులు నిద్ర చేసినా, ప్రార్థనలు చేసినా మేలు జరుగుతుందన్న నమ్మకం దేశ విదేశాల్లోనూ నెలకొని ఉంది. ఈ కారణంగా వేనాడు దర్గా విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. చారిత్రకంగా ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ దర్గాను మొదట గ్రామస్థులే అభివృద్ధి చేసుకున్నారు. అనంతరం విరాళాలు కూడా వెల్లువెత్తాయి. దర్గా ఉత్సవ కమిటీలతో గంధోత్సవాన్ని లక్షలాది మందితో జరిపేవారు. ఇటీవల హుండీ వివాదం, దర్గాపై ఆధిపత్య పోరు పెరిగి ఇక్కడి అల్లాతాత సమాధిలాగానే పెద్దదైంది. ఈ కారణంగా అసలు గంధోత్సవం జరుగుతుందా లేదా అన్న అనుమానాల మధ్య కేవలం ముజావర్లు, అక్కడి నిర్వాహకులే సంకల్పించుకొని గంధోత్సవ ఏర్పాట్లు ప్రారంభించారు. ముందుగా జెండాను ఎగురవేసి నిషాన్ జరిపినప్పటికీ గ్రామంలోని ఇరువర్గాల రాజకీయ నాయకులు హాజరు కాలేదు. ఆ తర్వాత కూడా దర్గా నిర్వాహకులు తమకు ఉన్న వనరుల మేరకు ఏర్పాట్లు చేశారు. విద్యుద్దీపాలంకరణలు, ఇతర ఏర్పాట్లలో దర్గాను అలంకరించారు. ఇక్కడ వివాదాల నేపథ్యంలో పోలీసులు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది తిరుమల బ్రహ్మోత్సవాలలో బందోబస్తుకు వెళ్లినప్పటికీ గూడూరు సబ్ డివిజన్ పరిధిలోని పోలీసులతో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. నాయుడుపేట సీఐ ప్రభాకర్‌రావు, సూళ్లూరుపేట ఎస్ఐ రవిబాబుల ఆధ్వర్యంలో పోలీసు బృందం బందోబస్తు నిర్వహిస్తున్నారు.

అప్పు చేసి పప్పు కూడా..! వేతనాలు ఇవ్వాలంటూ నిరసన

సత్యవేడు,అక్టోబర్ 3 ప్రభాతవార్త : బకాయి వేతనాలు చెల్లింపు కోసం పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులు ఆదివారం నుంచి ఆందోళన బాట పట్టారు. ఇందులో భాగంగానే సోమవారం తిరుపతి జిల్లా సత్యవేడు మండల పరిషత్ కార్యాలయం ఎదుట సిఐటియూ ఆధ్వర్యంలో పలువురు పారిశుద్ధ్య కార్మికులు ధర్నా చేశారు. సిఐటి యూ డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న గ్రీన్ అంబాజిడర్స్ కార్మికులకు సక్రమంగా వేతనాలు అందడం లేదన్నారు. గత 30 నెలలుగా కార్మికులకు వేతనాలు మంజూరు కావాల్సి ఉందన్నారు. ప్రస్తుతం కార్మికులకు చెల్లిస్తున్న ఆరువేల రూపాయాలు వేతనం ఏ మూలకు సరిపోవడం లేదన్నారు. న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పు మేరకు కార్మికులకు కనీసం నెలకు రూ.20వేలు వేలనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. జీవో నెం.551ను తక్షణమే రద్దు చేయాలన్నారు. కార్మికులకు అవసరమైన పనిముట్లు, రక్షణ పరికరాలు, యూనిఫాం దుస్తులు తదితర వాటిని అందించాలని ఆయన కోరారు. పారిశుద్ధ్య కార్మకులు ప్రమాదంలో చనిపోతే రూ.10లక్షలు సాధారణ మరణం అయితే రూ.5లక్షలు చెల్లించి బాధిత కుటుం బాలను ఆదుకోవాలని ఆయన కోరారు. అంతకుమునుపు డిమాండ్ల సాధన కోసం పారిశుద్ధ్యకార్మికులు నినాదాలు చేశారు.

రాష్ట్ర గవర్నర్‌కు స్వాగతం

రేణిగుంట, అక్టోబరు 3 ప్రభాతవార్త: రాష్ట్ర గవర్నర్ బిష్వభూషణ్ హరిచందన్ రేణిగుంట విమానాశ్రయంలో సోమవారం ఘన స్వాగతం లభించింది. ఆయనకు జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, అనంతపురం రేంజ్ డీఐజీ రవిప్రకాష్, తిరుపతి ఎస్పీ పరమేశ్వరరెడ్డి, మహిళా యూనివర్సిటీ వీసీ దువ్వూరు జమున, శ్రీకాళహస్తి, గూడూరు ఆర్డీవో రామారావు, మురళీకృష్ణ, సీఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ శుక్లా, తహసీల్దార్ శివప్రసాద్ తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు. అనంతరం ఆయన రోడ్డు మార్గంలో సతీ సమేతంగా తిరుమలకు బయలుదేరి వెళ్లారు. శ్రీవారి దర్శనానంతరం సతీ సమేతంగా రేణిగుంట విమానాశ్రయం చేరుకుని గన్నవరం బయలుదేరి వెళ్లారు.